


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891-2844000

25-31 డిసెంబర్, 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 44 | పేజీలు : 10




## ప్రగతి వైపు... వడి వడిగా...!

### 2022 ఏయూకు సరికొత్త అధ్యాయం
### పలు అంశాల్లో ముందడుగు వేసిన వర్సిటీ

**2022** ఏడాది ఆంధ్ర విశ్వవిద్యాలయం ఒక ప్రత్యేక అధ్యాయాన్ని నెలకొల్పింది. ఎంహెచ్ఆర్డి ర్యాంకింగ్‌లో ఫోర్త్ స్టార్ ర్యాంకిగ్ సాధించడంతో పాటు ఎన్నో ఆవిర్భావాలకు నూతన కార్యాలయాలు ఏర్పాటుకు పునాదులు వేసింది. యువతను సాంకేతిక ఆవిష్కరణల దిశగా ప్రోత్సహించే స్టార్టప్‌లు, ఇంక్యుబేషన్ సెంటర్లను నెలకొల్పింది. అంతర్జాతీయంగా రాణించేందుకు, యువత అవకాశాలకు బాటలు వేసేందుకు ప్రపంచ దేశాలతో పాటు, ప్రఖ్యాత వర్సిటీలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. వివిధ కార్యక్రమాల ద్వారా భారత ప్రధాని నరేంద్ర మోడీ, ఐటీ దిగ్గజం నారాయణమూర్తిలను విద్యార్థులకు పరిచయం చేసింది. ఇన్నోవేషన్ కౌన్సిల్, 15 ఛైర్ ప్రొఫెసర్స్ ఏర్పాటు ద్వారా విస్తృత పరిశోధనలకు, ఆవిష్కరణలకు బాటలు వేసింది. ఇలా 2022 ఏడాదిలో ఆంధ్ర విశ్వవిద్యాలయానికి గీటు రాయిగా నిలిచిన కొన్ని కార్యక్రమాలు ఈ వారం **ఏయూ లుక్స్** రౌండప్‌లో.

వివరాలు 2లో

### ఏ అవకాశాన్ని వదిలిపెట్టం

ఇన్ఫర్మేషన్ టెక్నాలజిలో 30 ఏళ్ల అనుభవం.

యూనివర్శిటిలో చేరిన తొలి రోజుల్లోనే ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ సెంటర్ ద్వారా ఏయూ ఎగ్జామినేషన్స్ ఆటోమేషన్, ఎంట్రన్స్ టెస్ట్ ఆటోమేషన్, సాలరీస్ ఆటోమేషన్‌కు రూపకల్పన.

అడ్మినిస్ట్రేషన్ ఫైల్స్ హ్యాండలింగ్ మూమెంట్ పై సంపూర్ణ అవగాహన.

సమగ్ర అభివృద్ధికి సత్సంకల్పంతో పాటు ఉత్తమ ఆలోచన చేయగల వైవిధ్యభరితమైన టీం వర్క్‌పై నమ్మకం.

అందుకోసమే నాలాంటి ఆలోచలనలే ఉన్న వారిని టీమ్‌గా ఏర్పాటు చేసుకున్నా. ఉన్న అతి కొద్ది వనరులతో ఏయూను అభివృద్ధి చేసేందుకు ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోలేదు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి గార్ల సంపూర్ణ ప్రోత్సాహం ఆంధ్ర విశ్వ విద్యాలయానికి రావడం ఒక అదృష్టంగా భావిస్తున్నా.

ఈ దిశగానే 2022 ఏడాదిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం.

ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్నోవేషన్ కౌన్సిల్ నెలకొల్పడం ద్వారా విద్యార్థుల ఆవిష్కరణలకు బాటలు వేశాం.

పెద్ద సంఖ్యలో స్టార్టప్‌లు, ఇంక్యుబేషన్ సెంటర్లు, ఛైర్ ప్రొఫెసర్లు ఏర్పాటు ద్వారా కొత్త ఆవిష్కరణలతో పాటు పరిశోధక రంగాన్ని బలోపేతం చేసేందుకు నిర్విరామంగా కృషి చేస్తున్నాం.

ఆక్రమణలలో ఉన్న 2.8 ఎకరాల భూమిని స్వాధీనంలోకి తీసుకున్నాం.

రాబోయే రోజుల్లో కూడా వర్సిటీ అభివృద్ధికి కావలసిన అన్ని అవకాశాలను వినియోగించుకుంటాం. అవసరమైన చర్యలన్నీ తీసుకుంటాం.

ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి, వైస్ ఛాన్సలర్

## ఏయూ ప్రోత్సాహంతో జాతీయ పోటీలకు




### జాతీయ స్థాయిలో రాణిస్తున్న నగర విద్యార్థులు
### ఏయూ ఇనిస్టిట్యూషన్స్ ఇన్నోవేషన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మార్గ దర్శకం
### ప్రతిభ చూపిన విద్యార్థులకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అభినందనలు

ఏయూ న్యూస్, డిసెంబర్ :విద్యార్థులను అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి జాతీయ స్థాయిలో నగరానికి చెందిన చిన్నారులు రాణిస్తున్నారు. రేసవానిపాలెంలోని శ్రీ శారద విద్యనిలయంకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో మూడు పోటీలకు ఎంపికయ్యారు. మంగళవారం ఉదయం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి వెల్లడించారు. నీతి ఆయోగ్ ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను సద్వినియోగం చేసుకుంటూ శ్రీ శారద విద్య నిలయం విద్యార్థులు మూడు జాతీయ స్థాయి సాంకేతిక పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బి), హైదరాబాద్ నిర్వహిస్తున్న అటల్ కేటలిస్ట్ ప్రోగ్రాంకు 4 బృందాలుగా 12 మంది విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. అటల్ టింకర్‌ప్రూనర్ 2022లో భాగంగా దీనిని నిర్వహిస్తున్నారు.

డెల్ టెక్నాలజీస్ సంసస్థ బెంగళూరులో నిర్వహిస్తున్న అటల్ మారథాన్‌లో భాగంగా నిర్వహిస్తున్న షిప్రూనర్స్ కార్యక్రమానికి మూగ్గురు సభ్యులు కలిగిన బాలిక బృందం ఎంపికయ్యారన్నారు. అత్యుత్తమ 30 టీంలలో ఒకటిగా విద్యార్థుల బృందం నిలచిందన్నారు.

హైస్కూల్ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న హ్యాకతాన్ హాక్‌క్లబ్‌లో

తరువాయి 5లో




వీసీతో సమావేశమైన దర్శకుడు తేజ

వివరాలు 5లో




# ప్రగతి వైపు వడివడిగా..

**ఆంధ్ర విశ్వవిద్యాలయం 2022 ఏడాదికిగాను ప్రగతి దిశగా విశేష కృషి చేసింది. పెద్ద ఎత్తున ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందిస్తూనే ఇతర దేశాలతో ఎంఓయూలు చేసుకుంది. సామాజిక ప్రగతిలో భాగంగా పలు పరిశోధనలకు ప్రత్యేక చైర్స్‌ను ఏర్పాటు చేసింది. నాడు నేడులో భాగంగా పదుల సంఖ్యలో వర్సిటీ భవన సముదాయాలను ఆధునీకరించింది. ప్రధాని నరేంద్ర మోడీని ఏయూ శతాబ్ది ఉత్సవాలకు ఆహ్వానించడం ద్వారా 2023 ఏడాదిలో మరింత అభివృద్ధి దిశగా దూసుకెళ్లేందుకు ప్రణాళిక ప్రారంభించింది.**



ఇంజనీరింగ్ కాలేజ పర్యటనలో వీసీతో నారాయణమూర్తి

ప్రపంచ ఐటీ దిగ్గజాల్లో ఇన్ఫోసిస్ అధినేత ఎన్.ఆర్.నారాయణమూర్తి ఒకరు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని కొత్త పుంతలు తొక్కించడం ద్వారా ఆయన ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఐటీ సెక్టార్‌గా నిలిచిన విషయం తెలిసిందే. అంతటి టెక్ దిగ్గజాన్ని ఏయూ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి తీసుకురావడం ద్వారా ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. వర్సిటీలో సుడిగాలి పర్యటన చేసిన నారాయణమూర్తి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ ద్వారా జరుగుతున్న భవిష్యత్ కార్యక్రమాలు, డ్రీమ్ వాల్ కాన్సెప్ట్‌లను పరిశీలించి విద్యార్థులతో మమేకమయ్యారు. అనంతరం ఏయూ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భవిష్యత్ అవకాశాలను యువతకు మార్గ నిర్దేశకం చేశారు.




అలుమ్ని సదస్సును ప్రారంభిస్తున్న ఇన్‌ఫోసిస్ నారాయణమూర్తి



సింబయాసిస్ సంస్థ చైర్ ప్రొఫెసర్ ఏర్పాటుకు ఎంఓయు

ఎంహెచ్ఆర్‌డి ర్యాంకింగ్‌లో ఫోర్త్ స్టార్ ర్యాంకింగ్ సాధించడంద్వారా సరికొత్త ఆవిష్కరణలవైపు ఏయూ పునాదులు వేసింది. ఎన్ఈపీ 2020లో భాగంగా ఆంధ్ర విశ్వ విద్యాలయం 230 అనుబంధ కళాశాల విద్యార్థులకు లోకల్ ఇండస్ట్రీలతో అనుసంధానం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఐఐఎం విశాఖపట్నంతో కలసి, ఇంటర్‌నేషనల్ స్కూల్ ఆఫ్ బిజినెస్ వైపు ఏయూ విద్యార్థుల ప్రోత్సాహానికి బాటలు వేసింది. ఇఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ద్వారా విద్యార్థులను ఆవిష్కరణల వైపు విద్యార్థులను పెద్ద ఎత్తున ప్రోత్సహించింది. అమెరికన్ కార్నర్ సేవలను తద్వారా అంతర్జాతీయ సమాజాన్ని చేరువ చేసే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించింది. వర్సిటీలో మునుపెన్నడూ లేని విధంగా 15 చైర్ ప్రొఫెసర్ల ఏర్పాటు చేసి సమాజ ఉపయుక్త పరిశోధనలకు నాంది పలికింది




అంబేద్కర్ చైర్ సదస్సులో మాట్లాడుతున్న వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి




ఆస్ట్రేలియా కాన్సులేట్ జనరల్ సారా కిర్లేవ్ తదితరులతో

ఏయూలో ఎంఓయూలు పరస్పర అవగాహనలు, ప్రతిపాదనలు 2022లో భారీ స్థాయిలో జరిగాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అవకాశాలను ఏయూ విద్యార్థులకు చేరువ చేయాలనే ఆకాంక్షతో వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఎంఓయూల పై ప్రత్యేక దృష్టి సారించారు. విద్యార్థులు అంతర్జాతీయ వర్సిటీల్లో చదవాలని, ఇంటర్న్‌షిప్‌లు చేయాలని, తద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. ఈ పరిణామాలను ముందుగానే గ్రహించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఈ దిశగా భవిష్యత్ విజన్‌తో ఐర్లాండ్, జపాన్, నెదర్లాండ్స్, యు.ఎస్.ఎ, ఆస్ట్రేలియా వంటి దేశాలతో, ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీలతో ఎంఓయూలు , పరస్పర ప్రతిపాదనలు జరిపారు.



నెదర్లాండ్ యూనివర్సిటీతో ఎంఓయు



ఏయూ భూములు చదును చేస్తున్న దృశ్యం

దశాబ్దాలుగా ఆక్రమణలలో ఉన్న వర్సిటీ భూములకు 2022 ఏడాదిలో ఏయూ యంత్రాంగం విముక్తి కలిగించింది. సీబీఐ డౌన్ నుంచి పోలమాంబ ఆలయం వరకూ విస్తరించి ఉన్న 2.8 ఎకరాల వర్సిటీ భూమిని స్వాధీనంలోకి తీసుకుంది. తద్వారా వందల కోట్లు విలువ చేసే ఈ భూమి అన్యాక్రాంతాన్ని అడ్డుకోవడం జరిగింది. దీంతో పాటు వర్సిటీలో నిరుపయోగంగా ఉండడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా నిలుస్తున్న 72 ఎకరాల భూమిని ఏయూ యంత్రాంగం వాడుకలోకి తీసుకొచ్చింది. దాతలు డాక్టర్ ఏసుపాదం, యు.రామకృష్ణరాజు సహకారంతో ఈభూములు వాడుకలోకి తెచ్చారు. దీంతో ఆయా భూములను వర్సిటీ విద్యార్థులు క్రీడా ప్రాంగణంగా పెద్ద ఎత్తుప విపిచెగించుకుంటున్నారు.



ఏయూ నూతన మైదానం




గౌతమ్ బుద్ధ ఆడిటోరియం

రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న నాడు - నేడు కార్యక్రమం సహకారంతో ఆంధ్ర విశ్వ విద్యాలయం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం అందిస్తున్న నిధులతో పాటు సొంతంగా వర్సిటీ సమకూర్చుకున్న నిధులను వినియోగించుకొని పదుల సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థుల వసతి గృహాలను ఆధునీకరించింది. శాతవాహన, నాగార్జున వసతి గృహాలతో పాటు, మహా రాణిపేటలోని మహిళా విద్యార్థినుల వసతి గృహం కోసం ఎడ్యు కేషన్ విభాగ భవన సముదాయాన్ని పూర్తి స్థాయిలో ఆధునీకరించారు. ఏయూ ఇంజినీరింగ్ కళశాలలో గౌతమ బుద్ధ ఆడిటోరియంతో పాటు, సీబీఐ డౌన్ దరి విద్యా హాస్టల్ సమీపంలో ఎస్ఎల్‌పిజి నూతన హాస్టల్ బ్లాక్‌ను నిర్మించింది. మరెన్నో అభివృద్ధి ఆధునీకరణ పనులు జరిగాయి.



ఆధునీకరించిన శాతవాహన హాస్టల్

# ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ ఆర్చరీ పోటీల్లో ఏయూ విద్యార్థికి గోల్డ్ మెడల్







ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ ఆర్చరీ పోటీల్లో ఐసారం కృష్ణసాయి, కిరణ్‌కుమార్ నాయుడు ఆర్చరీలో బంగారు పతకం సాధించారు. డిసెంబర్ 23 నుంచి 28 వరకూ పంజాబ్‌లోని గురు కాశి యూనివర్సిటీలో పురుషుల విభాగంలో ఆర్చరీ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో ఇండియన్ రౌండ్ 50 మీటర్ల పోటీలో అత్యధిక ప్రతిభ సాధించి బంగారు పతకం పొందారు. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ సాయి కిరణ్‌ను మిగతా క్రీడాకారులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. క్రీడలలో ప్రతి భ సాధించిన వారికి ఉద్యోగాలు కూడా కల్పించి

## అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి

ప్రోత్సాహంను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్, డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్ మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి 70 వరకూ పురుషులు, మహిళల విభాగంలో సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ , ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు క్రీడా జట్టులను పంపించడం జరుగుతుందన్నారు. క్రీడాకారులకు టీఏ, డీఏలతో పాటు ట్రాక్ షూట్‌లు కూడా క్రీడా మెటీరియల్ అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. క్రీడల్లోప్రోత్సాహం కల్పించేందుకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి నిరుపయోగంగా ఉన్న 73 ఎకరాలను క్రీడా క్రీడామైదానంగా తీర్చి దిద్దారన్నారు. ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఛైర్ ప్రొఫెసర్ ఎం.జేమ్స్ స్టీఫెన్, ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ. పల్లవి, గాయత్రి విద్యా పరిషత్ పి.డి. పి. కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న స్వర్ణోత్సవ సంబరాల్లో ఏయూ విద్యార్థులు ప్రతిభ



ఏయూ న్యూస్, డిసెంబర్ : జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు డిసెంబర్ 7 నుంచి 9 వరకూ ఉడా చిల్డ్రన్ థియేటర్‌లో జరిగాయి. సాంస్కృక కార్యక్రమాల్లో ఏయూ మ్యూజిక్ డిపార్ట్‌మెంట్ విద్యార్థులు జోనల్ స్థాయిలో విశేషమైన ప్రతిభ సాధించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్ర సృజనాత్మక సాంస్కృతిక సమితి ప్రతిభా వంతులకు నగదు బహుమతులతో పాటు అవార్డులు అందజేశారు. గ్రూపు విభాగంలో పి. పాపారత్నం, టి.పి.యశోదానంద్, కె. తేజశ్విని, కె. దీప్తి, కె. సాహిత్య, కె. కుమారి

## ఏయూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యూజిక్ విద్యార్థులు ప్రతిభ జోనల్ స్థాయి గ్రూప్, క్లాసికల్ మ్యూజిక్‌లో ప్రథమ బహుమతి విద్యార్థులను అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి






రూ.25వేల నగదుతో పాటు, అవార్డు అందుకున్నారు. సోలో కర్నాటక క్లాసికల్‌లో ఎస్. పార్థివ రూ.10వేలు నగదుతో పాటు అవార్డు అందుకున్నారు. యువజన అభ్యుదయ పర్యాటక సాంస్కృతిక శాఖా మంత్రి ఆర్.కె.రోజ చేతులమీదుగా ఈ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి ఏయూ విద్యార్థులను అభినందించారు. శిక్షణ ఇచ్చిన విభాగం హెడ్ ప్రొఫెసర్ ఎ. అనూరాధను, డాక్టర్ బాల గణేష్ ప్రశంసించారు. రాష్ట్ర స్థాయిలో వర్సిటీ విద్యార్థులను ఇతర విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

# రిపబ్లిక్‌డే పెరేడ్‌కు ఏయూ విద్యార్థులు ఎంపిక

## అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి



ఏయూ న్యూస్, డిసెంబర్ :ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి ఏయూకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు.ఆదిత్య కళాశాల నుంచి పి.రమ్య, ఏయూ ఫార్మశీ కళాశాల నుంచి జె.వాసు, స్పేసెస్ డిగ్రీ కళాశాల నుంచి వి.ఎస్.ఎన్ లక్ష్మణ్‌లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వీరిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో అభినందించారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రం నుంచి రిపబ్లిక్ డే పరేడ్‌కు 10 మంది విద్యార్థులు ఎంపిక కాగా ఏయూ నుంచి 3 ఎంపికయ్యారు. వీరికి జనవరి 1 నుంచి జనవరి 31 నుంచి వరకు ప్రత్యేక శిక్షణ, రిపబ్లిక్‌డే పరేడ్‌లో పాల్గొనే అవకాశం అందిస్తారు. జాతీయ సేవా పథకం వలంటీర్ల మార్చ్‌పాస్ట్‌లో ఏయూ విద్యార్థులు పాల్గొంటారు. రాష్ట్రపతి, ప్రధాని, ఇతర మంత్రులతో జరిగే వివిధ కార్యాక్రమాలలో పాల్గొనే అవకాశం విద్యార్థులకు కలుగుతుంది. వివిధ సాంస్కృతిక కార్యక్రామలలో వీరు భాగస్వామ ్యలవుతారు.

## వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి కి అభినందనలు తెలిపిన చైర్మన్ వాసుదేవమూర్తి



ఏయూ న్యూస్ డిసెంబర్, ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఛాంబర్‌లో ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఛార్టెడ్ ఎకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా బ్రాంచి చైర్మన్ జి. వాసుదేవమూర్తి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వర్సిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం వైస్ ఛాన్సలర్‌ను చైర్మన్ వాసుదేవ మూర్తి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు.

# వ్యక్తిగత సామాజిక అవసరాలకు కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు దోహద పడుతుంది

## రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్



ఏయూ న్యూస్, డిసెంబర్ : కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు వలన విద్యార్థి వాస్తవిక జ్ఞానాన్ని సంపాదించగలుగుతాడని రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని యూ.జి.సి. మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టుపై డిసెంబర్ 27న శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ కమ్యూనిటీ సర్వీస్ ప్రోజెక్టు కింద విద్యార్థులు ఒక వైపు సామాజిక సమస్యలు తెలుసుకుంటూనే, మరొక వైపు సామాజిక సమస్యలపై చైతన్యాన్ని కల్గిస్తారని, ఇది దీర్ఘ కాలంలో దేశాభివృద్ధికి, సామాజిక మార్పునకు ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న కాలేజి డవలప్‌మెంట్ కౌన్సిల్ డీన్ ఆచార్య ఎన్. సత్యనారాయణ మాట్లాడుతూ అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్ కమ్యూనిటీ సర్వీస్ ప్రోజెక్టును శ్రద్ధతో, అంకిత భావంతో అమలు చేయాలన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన బోర్డ్ కమ్యూనిటీ డవలప్‌మెంట్ ఎడ్యుకేషన్ ఆంధ్ర విశ్వవిద్యాలయం కో - ఆర్డినేటర్ ఏయూ యు.జి.సి - హెచ్‌ఆర్‌డి డైరెక్టర్ ఆచార్య ఎన్ఎడి పాల్ మాట్లాడుతూ ప్రతి ప్రిన్సిపాల్ కమ్యూనిటీ సర్వీస్ ప్రోజెక్టు గురించి తెలుసుకొని లెక్చరర్‌లను విద్యార్థులను అందుకు సంసిద్ధం చేయాలని కోరారు. శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్‌గా కమ్యూనిటీ సర్వీస్ ప్రోజెక్టు మాస్టర్ ట్రైనర్స్ ఇ.పి.ఎస్ భగ్యలక్ష్మి, వై. అనసూయా దేవి వ్యవహరించారు.

సాయంత్రం జరిగిన ముగింపు సమావేశంలో బోర్డ్ ఆఫ్ కమ్యూనిటీ డవలప్‌మెంట్ థ్రూ ఎడ్యుకేషన్ రాష్ట్ర సెక్రటరీ ఆచార్య దేవ కుమార్ ఆన్‌లైన్‌లో మాట్లాడుతూ అంతరా ఈ ప్రోజెక్టును విజయవంతం చేయ్యాలని, దీని 100 మార్కులు ఉన్నాయి కనుక ప్రోజెక్టు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. శిక్షణా కార్యక్రమంలో విజయనగరం జిల్లా నుంచి అనేక మంది డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.




## కెమిస్ట్రీ విభాగంలో రాంబాబుకు డాక్టరేట్



ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆంధ్రా యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగంలో టి.రాంబాబుకు డాక్టరేట్ లభించింది. ఆచర్య ఎస్. పాల్ డగ్లస్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను రాంబాబుకు డాక్టరేట్ లభిం చింది.

ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద్‌రెడ్డి ప్రత్తిపాటి రాంబాబుకు పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.



# ఈ వారం డాక్టరేట్లు

## మెరైన్ లివింగ్ రిసోర్సెస్ విభాగంలో పవన్‌కుమార్‌కు డాక్టరేట్



ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆంధ్రా యూనివర్సిటీ మెరైన్ లివింగ్ రిసోర్సెస్ విభాగంలో కొమ్మూరి పవన్ కుమార్‌కు డాక్టరేట్ లభించింది. ఆచార్య కె.రమేష్‌బాబు పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను పవన్ కుమార్‌కు పీహెచ్‌డీ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో పవనంకుమార్‌కు పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.

## జియో ఇంజినీరింగ్ విభాగంలో పెంటమ్మకు డాక్టరేట్



ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆంధ్రవిశ్వ విద్యా లయం జియో ఇంజినీరింగ్ విభాగంలో యెండా పెంటమ్మకు డాక్టరేట్ లభించింది. ప్రస్తుతం త్రిపుల్ ఐటీ డైరెక్టర్‌గా ఉన్న ఆచార్య పెద్దాడ జగదీశ్వం రావు పర్యవేక్షణలో ఈమెకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో యెండా పెంటమ్మకు పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.

## బయో కెమిస్ట్రీ విభాగంలో అర్చనకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, డిసెంబర్** : ఆంధ్ర విశ్వవిద్యాలయం బయో కెమిస్ట్రీ విభాగం పరిశోధక విద్యార్థి బొల్లవరపు అర్చనకు డాక్టరేట్ లభించింది. ఆచార్య టి. రాఘవ రావు పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఈమెకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో అర్చనకు పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.

## కామర్స్ అండ్ మేనేజిమెంట్ విభాగంలో గుమ్ములూరి రామకృష్ణ ప్రసాద్‌కు డాక్టరేట్



ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆంధ్రాయూనివర్సిటీ కామర్స్ అండ్ మేనేజిమెంట్ విభాగంలో గుమ్ములూరి రామకృష్ణ ప్రసాద్‌కు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి రామకృష్ణ ప్రసాద్‌కు పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు. అదే విధంగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విశ్రాంత ఉపకులపతి ఆచార్య బాలప్రసాద్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టర్ లభించింది.

## ఫార్మసీ విభాగంలో ప్రవీణకు డాక్టరేట్




ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆంధ్రా యూనివర్సిటీ ఫార్మసీ విభాగంలో మద్ది ప్రవీణకు డాక్టరేట్ లభించింది. విభాగం ఆచార్యులు బి. గంగారావు, వి. గిరిజా శాస్త్రిల సంయుక్త పర్యవేక్షణలో చేసిన పరిశోధనలకు గాను ఈమెకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో ప్రవీణకు పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.

## కెమిస్ట్రీ విభాగంలో రంగారావుకు డాక్టరేట్




ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆంధ్రా యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగంలో ప్రత్తిపాటి రంగారావుకు డాక్టరేట్ లభించింది. ఆచర్య ఎస్. పాల్ డగ్లస్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను రంగారావుకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ప్రత్తిపాటి రంగారావునకు పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు. రంగారావును తోటి పరిశోధకులు, నాన్ టీచింగ్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# ఏయూ ప్రోత్సాహంతో జాతీయ పోటీలకు

▶▶ మొదటి పేజీ తరువాయి




13 మంది విద్యార్థులు భాగస్వాములు అవుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 175 మంది విద్యార్థులు పాల్గొని 42 గంటల నిర్విరామ హ్యాకథాన్ డిసెంబర్ 30 నుంచి జనవరి 1వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరగుతుంది. ఈ హ్యాకథాన్‌కు ఎలాన్ మస్క్ ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నారు. గతంలో ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని ఆ హబ్ నిర్వహించిన హ్యాకథాన్‌లో ఈ పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలచారన్నారు. ఏయూలో గతంలో నిర్వహించిన ఐఐసి రీజినల్ మీట్‌లో 20 మంది విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శించారన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన ఇనిస్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్(ఐఐసి)కి 4 స్టార్ ర్యాంకింగ్, దేశంలోనే మెదటి మూడు స్థానాలలో ఒకటిగా రావడం జరిగిందన్నారు. యువతను పారిశ్రామిక వేత్తలుగా, ఆవిష్కర్తలుగా నిలపడానికి ఐఐసి పనిచేస్తోందన్నారు. వీరికి అవసరమైన సహకారం, మార్గదర్శకం అందించడం జరుగుతోంద ్న్నారు. జాతీయ స్థాయిలో రాణిస్తున్న పాఠశాల విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, అటల్ టింకరింగ్ లాబ్స్-ఏపి రీజినల్ మెంటార్ వి.రాజ శేఖర్, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరప్పు, శ్రీ శారద విద్యనిలయం ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఈడీలో రీడింగ్ సెన్సార్



ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్లే అయ్యే వీడియోలు రికార్డింగ్ చేసే సెన్సార్‌ను మా బృందం అభివృద్ధి చేయడం జరిగింది. దీంతో పాటు కోడింగ్ ఆధారంగా బి.పి. రీడింగ్ పరీక్షించే చిన్నపాటి యంత్ర సాంకేతికతతో కూడిన మెషిన్‌ను మేము అభివృద్ధి చేశాం. వీటిని వాడుకలోకి తీసుకు వచ్చేందుకు మరిన్ని మార్పులు చేసి అందుబాటులోకి తీసుకు రావలసి ఉంది. శ్రీ శారదా విద్యాలయం అధ్యాపకులు పరిశోధనల దిశగా మాకు అందించే ప్రోత్సాహాన్ని ఎంతో స్ఫూర్తినిస్తుంది. స్కూల్ సమయం అయిపోయిన తరువాత రాత్రి 9 గంటల వరకూ పలు ఆవిష్కరణలకు సంబంధించిన అవగాహనలు, ప్రయోగాలు మేం చేస్తూ ఉంటాం. మా విద్యా నిలయం ప్రిన్సిపాల్ సైతం 9 గంటల వరకూ మాతోనే ఉండి మమ్మల్ని ప్రోత్సహించడం చాలా ఆనందం కలిగిస్తుంది.

-రామ గణేష్,9వ తరగతి

## నైపుణ్యం పెంచుకోవాలన్నదే లక్ష్యం



రోటీన్‌కి భిన్నంగా విద్యార్థులను ప్రోత్సహించాలనే సంకల్పంతో శ్రీ శారద విద్యానిలయం ప్రయోగాత్మక పరిజ్ఞానంపై మాలో ఎక్కువ ఆసక్తిని పెంచుతుంది. ఈ నేపథ్యంలో మేము కూడా అందరు విద్యార్థుల్లా కాకుండా కొంచెం రొటీన్‌గా ఆలోచన చేస్తున్నాం. చదువు, రీసెర్చ్ రెండిటికీ సమ ప్రాధాన్యతను ఇస్తున్నాం. పాఠశాల స్థాయిలో మేము ఎం స్కిల్ నేర్చుకున్నాం, ప్రస్తుతం సమాజానికి అవసరమయ్యే సాంకేతికత ఏంటి అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తుం టాను. దీంతో ఆయా అంశాలపై పరిశోధనల ద్వారా సమాజానికి మేలు చేయడం తద్వారా గుర్తింపు తెచ్చుకోవాలన్నది మా ఆకాంక్ష .

-జశ్వంత్, 10వ తరగతి

## క్రియేటివిటీపై ఆసక్తి పెరిగింది



శారద విద్యా నిలయంలో ఆవిష్కరణలపైపు ప్రోత్సహించే విధానం మాలో క్రియేటివిటీపై ఆసక్తిని పెంచింది. త్రీడి ప్రింటింగ్, త్రీడి మోడలింగ్, త్రీడీ డిజైన్ వంటి అంశాలపై కొందరు తోటి విద్యార్థులతో కలసి నేను కొత్త ఆవిష్కరణల కోసం ప్రయోగాలు చేస్తున్నాను. ఈ అంవంలో ఇప్పటికే కొంత సాంకేతికతను అభివృద్ధి చేశాం. పి.ఎల్.ఎ ఫిల్మెంట్ ద్వారా ప్రింటింగ్ అభివృద్ధి చేస్తున్నాం. పూర్తి స్థాయిలో ఈ సాంకేతికత అందుబాటులోకి వస్తే ప్రయోజన కరంగా ఉంటుంది.

-అవినాష్,9వ తరగతి

## జాతీయ పోటీలకు ఎంపిక ఆనందాన్నిచ్చింది



అటల్ టింకరింగ్ ల్యాబ్(ఏటీఎల్) మారథాన్ ఎంపిక కావడం ఆనందాన్నిచ్చింది. ఏటీఎల్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో షీ ప్రెన్యూర్‌కు మేము ఎంపిక కావడం జరిగింది. గతంలో రెడ్యూస్ వాటర్ వేస్ట్ కాన్సెప్ట్ పై ప్రయోగాలు నిర్వహించాం. వాటర్ ట్యాంకుల ద్వారా నీరు వృథా కావడం తరచూ మనం చూస్తుంటాం. దీనిని అరికట్టడానికి కొంత సాంకేతికత అందుబాటులో ఉన్నప్పటికీ అది పూర్తి స్థాయిలో లేదు. ఈ నేపథ్యంలో వాటర్ వృథా కాకుండా కంట్రోల్ చేసే మెషిన్‌తో కూడిన సాంకేతికతను మేము అభివృద్ధి చేయడం జరిగింది. ఇందులో భాగంగా షీ ఎంటర్ ప్రెన్యూర్ పోటీలకు మేము ఎంపిక కావడం జరిగింది.

-పావని, 10వ తరగతి

## ఏయూను సందర్శించిన ప్రముఖ సినీ దర్శకుడు తేజ

### ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో మర్యాద పూర్వక భేటి



ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సిని దర్శకుడు తేజ బుధవారం సందర్శించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను తాను తెలుసు కుంటున్నానని, అవి తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చాయని ఈ సందర్భంగా తేజ తెలిపారు. విశ్వవిద్యాలయ ప్రగతిపై ఆనందం వ్యక్తం చేస్తూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా వర్సిటీ తరపున దర్శకుడు తేజను సత్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి తో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ రీజినల్ హెడ్ గోపి కృష్ణ బేటీ



ఏయూ న్యూస్, డిసెంబర్ :ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి కార్యాలయంలో హైదరాబాద్ హెచ్‌డిఎఫ్‌సి రీజినల్ బ్యాంక్ మేనేజర్ హెడ్ జి. రాఘవ గోపి కృష్ణ సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఏయూ విద్యార్థులకు హెచ్‌డిఎఫ్‌సి ప్లేస్ మెంట్స్ కల్పించేందుకు చర్చిందారు. ఈ అకాడమిక్ ఇయర్ లో మరలా విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వైస్ ఛాన్సలర్ ప్రసాదరెడ్డి పేర్కొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆచార్య నరసింహరావు

### ఉత్తర్వులు అందజేసి అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి




ఉత్తర్వులు అందజేసిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య నరసింహరావు

పలువురి అభినందన







ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా కామర్స్.మేనేజ్‌మెంట్ విభాగ ఆచార్య ఏ.నరసింహారావు నియమితులయ్యారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ నుంచి నియామక ఉత్తర్వులను నరసింహారావు స్వీకరించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత పాల్గొన్నారు. అనంతరం ఆచార్య నరసింహారావు ప్రిన్సిపాల్‌గా పదవీ బాధ్యతలను చేపట్టారు. గతంలో ఆచార్య నరసింహారావు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు.

### బాధ్యతలు స్వీకరణ

ఆర్ట్స్ కాలేజి ప్రిన్సిపాల్ గా ఆచార్య ఏ.నరసింహారావు డిసెంబర్ 24న బాధ్యతలు తీసుకున్నారు. ఆచార్య ఎ.నరసింహారావు కామర్స్ విభాగం హెడ్ గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన 1989లో ప్రొఫెసర్‌గా కామర్స్ విభాగంలో బాధ్యతలు స్వీకరించారు. 1991లో ఆంధ్రా యూనివర్సిటీలో పీహెచ్‌డీ అవార్డు పొందారు. పలు ప్రొఫెషనల్ అసోసియేషన్లలో మెంబర్ షిప్ కలిగి ఉన్నారు. వీటిలో భాగంగా ఇండియన్ కామర్స్ అసోసియేషన్ లైఫ్ మెంబర్‌గాను ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ ఆఫ్ మేనేజిమెంట్ ఎకౌంట్స్ ఆఫ్ ఇండియా (కోల్‌కతా) అసోసియేట్ మెంబర్ గాను కాస్ట్ అండ్ మేనేజిమెంట్, అకౌంట్స్(విశాఖపట్నం)లో లైఫ్ మెంబర్‌గా ఉన్నారు. అలాగే పలు రీసెర్చ్ ప్రోజెక్టులు నిర్వహిస్తున్నారు. యు.జి.సి నుంచి మంజూరైన ఎన్విరాన్‌మెంటల్ ఎకౌంట్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. అలాగే యూజీసీ నుంచి వచ్చిన ప్రభుత్వ సంస్థలలో పెట్టుబడులు పెట్టడంపై ప్రోజెక్టు నిర్వహించారు. ట్రేడ్ యూనియన్ మూవ్‌మెంట్ ఇన్ విశాఖపట్నం ప్రోజెక్టును విజయవంతంగా నిర్వహించారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, పలు విభాగాల ఆచార్యులు నూతనంగా నియమితులైన ప్రిన్సిపాల్ ఆచార్య ఎ. నరసింహారావును మర్యాద పూర్వకంగా ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు కలిసి అభినందనలు తెలిపారు. ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవి, ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆచార్య ఎన్ విజయమోహన్, ఏయూ ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ఆచార్య డాక్టర్ షారోన్ రాజు, ఆచార్య నాగరాజకుమారి, వివిధ విభాగాలకు చెందిన ఆచార్యులు, ఉద్యోగులుఅభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య ఎ. నరసింహారావు మాట్లాడుతూ త్వరలో విభాగాలను పరిశీలించనున్నట్లు తెలిపారు. తనకు అభినందనలు తెలియజేసిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఏయూ భూములు పరిరక్షించిన వైస్ ఛాన్సలర్ ఆచార్య వి.వి.జి.డి. ప్రసాదరెడ్డి కి ప్రశంసలు

## ఏయూ భూముల పరిరక్షణకు శాశ్వత పరిష్కారం లభించింది

**ఏయూన్యూస్, డిసెంబర్ :** అన్యాక్రాంతమైన భూములను ఆంధ్రా యూనివర్సిటీ తిరిగి స్వాధీనం చేసుకుంది. ఆ భూముల్లో నిర్మించిన దుకాణాలను తొలగించి, కబ్జా చేసిన ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకుంది. ఏయూ స్థలం ప్రహారీ గోడను పగుల తీసి ఆక్రమించి షెడ్లు నిర్మించిన వారి వద్ద ఆ స్థలానికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవు. చాలా కాలంగా ఆక్రమణలకు గురైన విలువైన ఏయూ భూములు స్వాధీనం చేసుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏయూ పూర్వ విద్యార్థులు, పరిశోధకులు, విద్యార్థులు, ఉద్యోగులు, ఆచార్యులు నగర పౌరులు దీనిని స్వాగతిస్తున్నారు.విశాఖ ఆంధ్రా యూనివర్సిటీ పాత సీబీఐ జంక్షన్ నుంచి పోలమాంబ ఆలయం వరకూ సువిశాలమైన భూమి ఉంది. ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ నుంచి పోలమాంబ ఆలయం వరకూ రహదారికి ఆనుకొని ఉన్న విలువైన స్థలాన్ని కొందరు ఆక్రమించి అనధికారంగా దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. కారుషెడ్లు, వివిధ దుకాణాలు, టీ పాయింట్లు, టిఫిన్ సెంటర్లు నిర్వహిస్తూ అద్దెలు వసూలు చేసుకుంటున్నారు. గతంలో ఇక్కడ విచ్చల విడిగా ఆక్రమించుకొని ఇటువంటి వ్యవహారలు నిర్వహిస్తున్నారు. తాజాగా ఏయూ అధికారులు మరో సారి జీవీఎంసీకి ఫిర్యాదు చేయడంతో అక్రమ నిర్మాణాలను అక్టోబర్ 31న తొలగించారు. పెద వాల్తేరు పోలమాంబ ఆలయానికి ఆనుకొని ఏయూకు 2.8 ఎకరాలు భూమి ఉంది. 1941లోనే దీనిని నిర్ణీత రుసుము చెల్లించి కొనుగోలు చేసింది. కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం అప్పటి నుంచి ఆభూమి ఏయూ స్వాధీనంలోనే ఉంది. టౌన్ సర్వే రిజిస్టర్ ప్రకారం ఈ భూములు ఏయూకు చెందినవేనని 1989 నాటి అడంగల్ కాపీలు ఏయూ వద్ద ఉన్నాయి.1992లో ఈ స్థలాన్ని ఆక్రమించు కోవడానికి ప్రయత్నించిన కొందరు కోర్టుకు వెళ్లగా స్పెషల్ కోర్టు ఏయూకు అను కూలంగా తీర్పు ఇచ్చింది. 1993 ఫిబ్రవరి 16న తహసీ ల్దార్ స్వయంగా ఇక్కడ ఉన్న తాటాకు ఇళ్లను తొలగించారు. ఆక్రమణదారులైన కుందం అప్పారావుతో పాటు, మరో 13 మంది నుంచి భూమిని స్వాధీనం చేసుకొని ఖాళీ స్థలాన్ని ఏయూకు అప్పగించారు. దీనిపై ఏయూకు సర్వహక్కులు ఉన్నాయంటూ తహసీల్దార్ ఏయూకు లిఖిత పూర్వకంగా ఉత్తర్వులు ఇచ్చారు.పెట్రోలు బంక్ నుంచి పోలమాంబ ఆలయం వరకూ రహదారి విస్తరణకు ఏయూకు చెందిన ఈ స్థలం నుంచే కొంత భూమిని జీవీఎంసీకి అప్పగించింది. దీనికి పరిహారంగా ఏయూకు జీవీఎంసీ ప్రత్యామ్నాయ భూమిని సైతం ఇచ్చింది. అందులోనే ఏయూ అంతర్జాతీయ విద్యార్థినులకు హాస్టల్ సముదాయాన్ని నిర్మించింది.





ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతోపాటు పలు ప్రాజెక్టులు, ఇన్నోవేషన్, స్టార్టప్స్,పరస్పర ఎంఓయూలు , విద్యార్థులకు ఉపాధిఅవకాశాలు కల్పించడంలో ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి మంచి పరిపాలనాధ్యక్షుడుగా పేర్కోన్నారు. అలాగే ఏయూ భూములు గత 50 ఏళ్లుగా అక్రమణలకు గురియ్యాయని, ఆభూములు వెనక్కి రప్పించి వర్సిటికి ఎంతో మేలు చేకూర్చారన్నారు. ఇంత వరకూ ఎవరూ ఇలాంటి సాహసం చేయలేదని, వైస్ ఛాన్సలర్ ప్రసాదరెడ్డికి అభినందనీయం

**ఆచార్య టి.వి. కృష్ణ**
**డైరెక్టర్ ప్రెస్ అండ్ పబ్లికేషన్స్ ఏయూ**



ఆంధ్రవిశ్వవిద్యాలయం భూములు అక్రమించిన వారి నుంచి వర్సిటి భూములు వెనక్కి రప్పించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి కి ప్రశంసనీయం, ఎన్నో ఏళ్ల నుంచిఈ భూములు ఆక్రమించి వాడుకుంటున్నారని. ఈ భూములు కోట్లాది విలువ చేస్తాయని, ఈ భూములు వెనక్కి తీసుకువచ్చి వర్సిటికి ఎంతో మంచి పని చేసిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి కి అభినందనలు ప్రభుత్వ భూములు ఎవ్వరూ ఆక్రమించిన ఎప్పటికైనా ప్రభుత్వానికి చెల్లుతుంది. వర్సిటిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి తామంతా ఎల్లవేళలా అభివృద్దికి చేయూతనిస్తాం.

**సీనియర్ ఆచార్యులు డాక్టర్ పి. అర్జున్**
**ఏయూ చీఫ్ ఎంప్లాయిమెంట్ భ్యూరో**



ఆంధ్రవిశ్వవిద్యాలయం ను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకుఉపాధి అవకాశాలు కల్పిస్తూ, ,విద్యార్థులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్న సంకల్పం తో పనిచేస్తున్న వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి కి అభినందనీయం, గత యాబై ఏళ్లుగా ఏయూ భూములు చాలా మంది ఆక్రమించిన వాటిని మంచి సంకల్పంతో భూములు వెనక్కి రప్పించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ప్రశంసనీయం,వీసీ కృషి ఎంతో గోప్పది, కోట్లాదిక రూపాయల విలవచేసే భూములు ప్రభుత్వ సహాకారంతో వెనక్కి రప్పించి మంచి సాహాసోపేతమైన చర్య.

**ఆచార్య ఎస్. పుల్లారావు,**
**హెడ్, ఎకనామిక్స్ విభాగం, ఏయూ**



ఎంతో సాహాసోపేతంగా ఏయూ భూములు రక్షించిన వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డికే చెల్లింది. చాలామంది అదికార్లు వచ్చినప్పటికి కోట్లాది రూపాయల విలువ చేసే భూములు రక్షించ లేదనే చెప్పాలి. వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి పరిపాలనాధ్యక్షడు ని మంచి పేరు వచ్చింది. అలాగే వర్సిటి భూములు వెనక్కి రప్పించి వర్సిటికి ఎంతో మేలు చేసారు. ప్రస్తుతం వర్సిటికి భవన సదుపాయాలు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఇప్పటికి పలు భవనాలు నిర్మాణం చేపట్టిన వీసీ ఈ స్థలాల్లో కూడా విద్యార్థులకు వసతి భవనం నిర్మాణం చేపట్టాలని కోరారు.

**డాక్టర్ ఆషా ఇమ్మానియల్ రాజ్**
**ఏయూ, చీఫ్ వార్డెన్ ఇంటర్నేషనల్ హాస్టల్,**



ఆంధ్రవిశ్వవిద్యాలయం భూములు ఎంతో సాహాస పేతంగా వెనక్కి తీసుకు వచ్చిన వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి వారికి అభినందనలు, ఎన్నో ఏళ్లబట్టి ఈ భూములు అక్రమణలకు గరైయ్యాయి. ఈ భూములు రిక్షంచి వర్సిటి కోట్లాది రూపాయలు ఆదాయం చేకూర్చిపెట్టిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి వారికి అభినందనలు, అలాగే ఏయూ అభివృద్దిపథంలో నడిపిస్తున్నారు. భవనాలు నిర్మాణం, విద్యార్థులకు ఉపాధి తదితర కార్యక్రమాలు నిర్వహించి మంచి పరిపాలనాధ్యక్షుడిగా పేరుతెచ్చుకున్నారు.

**అసిస్టెంట్ ప్రోఫెసర్ డాక్టర్ కె. రాజమాణ్యిక్యం**
**వార్డెన్ ఇంటర్నేషనల్ హాస్టల్, ఏయూ**



ఏయూ భూములు పరిరక్షణ చేసిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి వారికి అభినందనలు, గతంలో చాలా మంది వైస్ ఛాన్సలర్స్ వచ్చినప్పటికి పోలమాంబ టెంపుల్ నుంచి సిబిఐ డౌన్ వరకు ఉన్న భూములు చాలా కాలంగా ఆక్రమణలో ఉన్నాయి.ఈ భూములు పరిరక్షించలేని పరిస్థితి ఉంది. వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఎంతో సాహాసోపేతమైన చర్యతో వర్శిటి భూములు పరిరక్షించి వర్సిటి తెచ్చారు. . కోట్లాది రూపాయలు విలువ చేసే భూములు వర్సిటికి రప్పించడం అభినందనీయం.

**డాక్టర్ వి.లక్ష్మణరావు,**
**మెట్రాలజీ ఎండ్ ఓసిలోగ్రఫీ విభాగం ఏయూ**



ఏయూ లో చాలా కాలం నుంచి తుప్పలు తో ఉన్న భూమిని క్రీడా మైధానంగా రూపు దిద్దిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి వారికి అభినందనలు , అలాగే పోలమాంబ టెంపుల్ నుంచి సిబిఐ డౌన్ వరకు ఉన్న ఏయూ భూములు పరిరక్షించడం చాలా మంచి పరిణామం, ప్రభుత్వ భూములు ఎవరైనా ఆక్రమించినా చెల్లదు. చాలా మంది వైస్ ఛాన్సలర్స్ వచ్చి నప్పటికి ఇంత సాహాసోపేతమైన చర్యలు ఎవ్వరూ తీసుకోలేక పోయారు. కాని చేయలేని పరిస్థితి నెలకోంది. వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి కి సర్వత్రా ప్రశంసనీయం.

**డాక్టర్ వై. శ్రీనివాసరావు,**
**వ్యాయామవిద్యావిబాగంహెడ్ బుల్లయ్య కళాశాల**



ఆంధ్రవిశ్వవిద్యాలయం అభివృద్ధి పథంలో పయణిస్తుంది. వర్సిటిలో పలు విద్యార్థులకు సరిపడా భవన సముదాయాలు ఏర్పాటు చేసిన ఘనత ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డికే దక్కింది. కోట్లాది రూపాయల విలువైన భవనాలు నిర్మాణం చేసి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా కృషి చేసారు. ప్రభుత్వం నాడు నేడు ప్రవేశపెట్టి నేపథ్యంలో వర్సిటి భవనాలు బాగుచేసారు. అలాగే పోలమాంబ గుడివద్ద నుంచి సిబిఐ డౌను వరకు ఏయూ భూములు చాలా కాలం నుంచి ఆక్రమించారు. ఈ భూములు ను రక్షించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి వార్కి అభినందనలు.

**డాక్టర్ వాసుదేవరాజు**
**కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్**
**వ్యాయామ విద్యా విభాగం ఏయూ**

# ఆధునిక కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ లేబరేటరీ ప్రారంభం

**ప్రయోగశాలల సమాహారంగా విభాగం నిలవాలి**

**ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి**







ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయ ఆచార్యులు ప్రయోగశాలలను స్థాపించి, అభివృద్ధి చేసే విధంగా కృషిచేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగంలో నూతనంగా అభివృద్ధి చేసిన సాఫ్ట్‌వేర్ లాబరేటరీని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆచార్యులతో భేటీ అయ్యారు. కంప్యూటర్ రంగంలో వర్తమాన



పరిశోధన రంగాలపై విభాగంలో ఐదారు పరిశోధన కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆచార్యులు తమ నిపుణత కలిగిన అంశాన్ని ఆధారంగా చేసుకుని ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులను ఆయా రంగాలలో నిష్ణాతులుగా తీర్చిదిద్దడానికి, వారిలో ఆసక్తి, జిజ్ఞాస కలిగించడానికి ఉపయుక్తంగా ఈ ప్రయోగశాలలు నిలవాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఆచార్య కె.వెంకట రావు, ఐటి విభాగాధిపతి ఆచార్య కుంజం నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## డిసిఎంఎస్ విభాగాధిపతిగా

# ఆచార్య జాలాది రవి

**అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**




ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆంధ్రవిశ్వవిద్యా లయం కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతిగా ఆచార్య జాలాది రవి నియమితులయ్యారు. శనివారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ నుంచి ఉత్తర్వులను జాలాది రవి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆచార్య జాలాది రవిని వీసీ పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆచార్య రవిని విభాగ ఆచార్యులు, విశ్రాంత ఆచార్యులు అభినందించారు.

# గణాంక ఆవిష్కరణ సాంకేతికతలపై సదస్సు





ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం స్టేటస్టిక్స్ పాపులేషన్ రీసర్చ్ సెంటర్ లో గణాంక ఆవిష్కరణ సాంకేతికతలపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు టీఎల్ఎన్ సభా హాల్‌లో డిసెంబర్ 28న నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత, పూర్వ ఛైర్మన్ ఇండియన్ స్టాటస్టికల్ ఇనిస్టిట్యూట్ రిటైర్డ్ ప్రొఫెసర్ పాల్గొని ప్రసంగించారు. గణాంక ఆవిష్కరణ, సాంకేతికతలపై నాలెడ్జ్ డిస్కవరీస్ ప్రాముఖ్యతను వివరించారు. అనుబంధ గణిత శాస్త్రాల వివిధ రంగాలలో పురోగతి నిజ జీవితంలో విధానాలు అనువర్తనాలు సమస్యలపై సావనీర్‌ను ఆవిష్కరించారు. అధ్యక్షత వహించిన ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాసరావు, విశ్రాంత ఆచార్యులు డాక్టర్ సి. ఉమాశంకర్ ఏయూ రెక్టార్ ఆచర్య కె. సమత, ఆచార్య తిరుపతిరావు, ఆచార్య పి.సురేష్ వర్మ, ఆచార్య బి. మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.


# సౌత్ జోన్ చాన్సలర్స్ మీట్ పై ప్రత్యేక సమావేశం



ఏయూ న్యూస్, డిసెంబర్ :ఆంధ్రవిశ్వవిద్యాలయం వేదికగా ఎఐయు సౌత్ జోన్ వైస్ ఛాన్సలర్స్ మీట్ జనవరి 31, ఫిబ్రవరి 1 న ఏయూలో రీసెర్చ్ ఎక్స్‌లెన్స్ ఫర్ ట్రాన్స్‌ఫర్‌మేటీవ్ హైయ్యర్ ఎడ్యుకేషన్‌పై సమావేశం నిర్వహించనున్నారు. ఈ ఏర్పాట్లు పై వైస్ ఛాన్సలర్స్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఉత్వర్వులు మేరకు డిసెంబర్ 31 న పూర్వ విద్యార్థుల సమావేశ మందిరంలో వివిధ విభాగాల ఆచార్యులు, వార్డెన్లు, డైరెక్టర్లు, హెడ్ లతో ప్రత్యేక సమావేశం జరిగింది.డాక్టర్ బి.ఆర్ అంబ్‌ద్కర్ పూర్వ విసి ఆచార్య రాంజీ, ఆచార్య మోహన్ వెంకట్రామ్,ఈవెంట్ మేనేజర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్శిటి ఛైర్ ప్రొఫెసర్, కన్వీనర్లు, మెంబర్లు సమావేశంపై సదస్సు విజయ వంతం చేసే విధంగా పలు కమిటీలు చర్చించారు.



# క్యాలెండర్లు ఆవిష్కరించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి






ఏయూ న్యూస్, డిసెంబర్ :ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చేతులు మీదుగా ఎరుక న్యూస్ క్యాలండర్ ఆవిష్కరణ జరిగింది. ఏయూ వీసీ ఛాంబర్లో డిసెంబర్ 31 న జరిగింది. ఈసందర్భంగా క్యాలండర్ ప్రింట్ చేసిన న్యూస్ ఎడిటర్ పి. నారాయణను అభినందించారు.కార్యక్రమంలో ఎరుక న్యూస్ రిపోర్టర్లు తదితరులు పాల్గోన్నారు. అలాగే చైతన్య ఉమెన్స్ కళాశాల తెలుగు క్యాలండర్ ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ తోపాటు ఉద్యోగులు, పరిశోధకులు పాల్గోన్నారు.





# ఏయూలో నూతన సంవత్సర సెలబ్రేషన్స్ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డికి అభినందనలు




ఏయూ న్యూస్, డిసెంబర్ నూతన సంవత్సరం 2023 పురుష్కరించుకుని ఏయూ పరిపాలనా విభాగం వద్ద ఉన్న పూర్వ వీసీ కట్టమంచి రామలింగారెడ్డి విగ్రహం వద్ద వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి కేకు కటింగ్ చేసి విద్యార్థులకు పంపిణీ చేసారు. డాక్టర్ యుగందర్ నేత్రుత్వంలో ఎన్‌సిసి విద్యార్థులు వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డికి గౌరవ వందనం చేసారు.చీఫ్ సెక్యూరిటి అధికారి మహ్మద్ ఖాన్, ఏయూ స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ ఆచార్య ఎన్ విజయమోహన్ పాల్గొన్నారు. అనంతరం వీసీ ఆయన కార్యలయానికి వెల్లారు.

వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి కి ఏయూ ఆచార్యులు, పరిశోధకులు, వివిధ సంస్థల ప్రతినిదులు, ఎఫిలియేటెడ్ కళాశాల ప్రిన్సిపాల్స్, నాన్ టీచింగ్ ఉద్యోగులు,పోలీస్ అధికార్లు, జివిఎంసి అదికార్లు, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ 2023 అంతా మంచి జరగాలని వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి తెలిపారు. అలాగే రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్‌కు ఏయూ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేసారు.



















# వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డికి ఉద్యోగులు అభినందన వెల్లువ
# ఏయూలో న్యూ ఇయర్ సెలాబ్రేషన్స్ 2023

























## నూతన సంవత్సరం పురస్కరించుకుని కేకు కటింగ్ చేసిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

## ఎన్‌సిసి కెడిట్స్ పంపిణీ చేసిన వీసీ
















# ఏయూ లో ఇంటర్ కాలేజియేట్ మహిళల ఖో ఖో పోటీల విజేతలకు

## బహుమతి ప్రధానం చేసిన రెక్టార్ ఆచార్య కె. సమత

ఏయూ న్యూస్, డిసెంబర్, మహిళల ఖోఖో పోటీలు రెక్టార్ ఆచార్య కె. సమత ముఖ్యఅతిథిగా పాల్గోని ప్రారంబించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ కన్పర్చిన వారు ఉన్నత స్థానాలు అదిరోహిస్తారన్నారు. క్యాంపస్ లో తరచూ క్రీడలు నిర్వహించడం పట్ల వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఆచార్య ఎణ్. విజయమోహన్ ను అభినందించారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు చాలా ప్రోత్సాహం కల్పిస్తుందని వివిధ కళాశాలల విద్యార్ధులు వినియోగించు కోవాలన్నారు. ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిభ గల క్రీడాకారులకు ఉద్యోగాలు ఇస్తున్నారు. ఈ సందర్భంగా గుర్తుచేసారు. యూ డైరెక్టర్ ఆఫ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ డైరెక్టర్ ఆచార్య ఎణ్. విజయమోహన్ మాట్లాడుతూ ఇక్కడ ప్రతిభ సాదించిన క్రీడాకారులు సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటి పోటీల్లో ఎంపిక అవుతారన్నారు. అనంతరం విజేతలకు ఏయూ ఇంటర్ కాలిజియట్ మహిళల ఖోఖో పోటీల్లో ప్రధమస్థానంలో డాక్టర్ బుల్లయ్య కళాశాల, ద్వితీయ స్థానంలోవిశాఖ గవర్నమెంట్ మహిళా డిగ్రీ కళాశాల, మూడవ స్థానంలో సెంట్ జోసెప్ కాలేజ్ నిల్యాయి. ఈసందర్భంగా రెక్టార్ ఆచార్య కె. సమత విజేతలకు బహుమతి ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ఏయూ వ్యాయామ విద్యా విబాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్ విజయమోహన్, ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ. పల్లవి, డాక్టర్ వై. శ్రీనివాసరావు, తదితరులు పాల్గోన్నారు. మరో మ్యాచ్‌లో విభాగం హెడ్ డాక్టర్ ఎ. పల్లవి టాస్ వేసి ఖోఖో మ్యాచ్ ను ప్రారంబించారు. అనంతరం మాట్లాడుతూ ఏయూ ఎఫిలియేషన్ కళాశాలలు నుంచి వచ్చి క్రీడా కారులు ప్రతిభ సాదించి యూనివర్శిటికి ఎంపికయ్యే విధంగా ఆడాలని సూచించారు. ఇటీవల మహిళలు క్రీడల్లో ఎక్కువగా పాల్గోంటున్నట్లు తెలిపారు.




## ఏయూ ఇంటర్ కాలేజియేట్ పురుషుల ఖో ఖో పోటీల్లో విజేతగా డాక్టర్ బుల్లయ్య కళాశాల

## బహుమతి ప్రధానం చేసిన ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ. నర్సింహారావు










ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం అంతర కళశాలల పురుషుల, ఖో ఖో పోటీలు ఏయూ సిల్వర్ జూబ్లీ క్రీడా మైదానంలో జరిగాయి. ఈ సందర్భంగా పురుషుల పోటీలను ఏయూ కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఎ. నరసింహరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలలో ప్రతిభ సాధించిన వారు ఉన్నత అవకాశాలు వస్తాయన్నారు. ఈ పోటీల్లో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల ప్రథమ స్థానంలోనూ, ద్వితీయ స్థానంలో అనకాపల్లి ఏఎంఎఎల్ కళాశాల, మూడవ స్థానంలో విజయనగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విజేతలుగా నిలిచాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ. నర్సింహరావు ముఖ్య అతిథిగా పాల్గొని ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ ఆచార్య ఎన్ విజయమోహన్, ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ. పల్లవి, డాక్టర్ బుల్లయ్య కళాశాల వ్యాయామ విద్యావిభాగం హెడ్ డాక్టర్ వై శ్రీనివాసరావు, డాక్టర్ వివిఎస్ కృష్ణాకళాశాల లెక్చరర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వి. సంధ్యా రాణి, ఐఐపిఇ స్పోర్ట్స్ ఆఫీసర్ జి. వెంకటేశ్వర్లు, పిడి దుర్గాభవాణి,డాక్టర్ ప్రవీణ్, పిడి సంధ్య, ఏయూ వ్యాయామ విద్యా విబాగం ఎంపిఇడి విద్యార్థులు, పరిశోధకులు వివిధ కళాశాలలు నుంచి పిడిలు తదితరులు పాల్గోన్నారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422